తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

08 నవంబర్ 2025

పేజీలు : 10









# స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి 'వందేమాతరం'

**- ప్రారంభమైన గీతాలాపనలు - ప్రభుత్వ కార్యాలయాల్లో పాల్గొన్న అధికారులు**

**మహబూబ్ నగర్,టౌన్ నవంబర్ 07(జనం సాక్షి ) :** వందే మాతరం జాతీయ గీతాన్ని మహాకవి బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లో వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు. కలెక్టర్ విజయేందిర బోయి ఆధ్వర్యంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అందరూ స్వచ్ఛందంగా పాల్గొని దేశభక్తి భావాన్ని చాటారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. సామూహిక గీతాలాపనలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, కిరణ్ కుమార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ కలెక్టరేట్ సువర్ణ రాజ్,అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**వనపర్తి బ్యూరో నవంబర్ 7 జనం సాక్షి**

భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి పోసిన వందేమాతర గీతానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సమైక్యంగా ఆలపించడం ఎంతో గర్వకారణంగా ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు.బంకించంద్ర ఛటర్జీ వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికారులు, ఐ.డి.ఒ.సి సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని సామూహికంగా ఆలపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్యమకారులకు వందేమాతర గీతం ఒక స్ఫూర్తిని ఇచ్చిందని గుర్తు చేశారు.150 సంవత్సరాలుగా మన సమిష్టి జీవనంలో అంతర్భాగంగా ఉన్న ఈ గీతం భావి తరానికి సైతం స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, జిల్లా అధికారులు, ఐ.డి. ఒ.సి సిబ్బంది గీతాలాపన చేశారు.

**150 ఏళ్ల వందే మాతరం స్వాతంత్ర్య స్ఫూర్తికి నిదర్శనం**

**జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ వీరా రెడ్డి**

దేశభక్తి, ఐక్యత, జాతీయ గౌరవానికి ప్రతీకగా నిలిచిన వందే మాతర, జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను పురస్కరించుకుని, శుక్రవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వందే మాతర, జాతీయ గీతం 150 సంవత్సరాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, అధికారులు, కార్యాలయ సిబ్బంది కలిసి సమిష్టిగా వందే మాతరం గీతాన్ని సమూహికంగా ఆలపించారు. డిసిఆర్బి డిఎస్పీ, ఉమామహేశ్వరావు. స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్.రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**వందేమాతరం గేయం జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది**

**- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 7(జనంసాక్షి):** జాతీయ భావం,ఆంగ్లేయుల పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం గీతం, మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చిందని, జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించి దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. 1875 నవంబర్ 7న బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం *మిగతా లోపలి పేజీల్లో..*

# పారిశుద్ధ్య నిర్వహణ ఇలాగేనా..!

**ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం**

**అస్తవ్యస్తంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు**

**సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల ఆకస్మికంగా తనిఖీ**

**ప్రధానోపాధ్యాయురాలి ని సస్పెన్షన్ చేయాలని ఆదేశం**

**జిల్లా కలెక్టర్ పి. ప్రవీణ్య**



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 07(జనం సాక్షి) :** ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ ఇలా ఉంటే ఎలా అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ప్రశ్నించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పారిశుద్ధ్య సమస్యపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో పారిశుద్ధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలిని సస్పెన్షన్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో శానిటేషన్ సమస్య, ఎఫ్ఆర్ఎస్ సిస్టం సరిగా అమలు చేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా పాఠశాలలో మూత్రశా లలు, మరుగుదొడ్లను పరిశీలించారు. అపరిశుభ్రంగా ఉండడంతో పాటు, పాఠశాల లో శానిటేషన్ సమస్య కలెక్టర్ దృష్టికి రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రోజాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిని *మిగతా 9లో..*

# మొంథా మిగిల్చిన భారీ నష్టం

◆ రైతులను పట్టించుకోని వ్యవసాయ అధికారులు

◆ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని రైతులు, ప్రజా సంఘాల డిమాండ్





**కల్వకుర్తి నవంబర్ 07 (జనం సాక్షి)**

కల్వకుర్తి మండలంలో మొంథా తుఫాను వల్ల సంభవించిన భారీ వర్షాలు రావడంతో రైతులు భారీ నష్టాన్ని చూడాల్సి వచ్చింది. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో దాదాపుగా 100 ఎకరాల వరి పంట పూర్తిగా నేలపాలైంది. గత నెల 29 నుండి వరుసగా వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ పంట నష్టం అయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం పంటలు పరిశీలించడానికి అధికారులు రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో భారీ వర్షాలకు భారీగా పంట నష్టాలు జరిగాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాగుల పరివాహక, లోతట్టు ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. వరి, పత్తి, కంది,వేరుశనగ పంటలపై తీవ్ర ప్రభావం పడిందని అన్నారు. వందలాది ఎకరాల్లో వరి నేల వాలింది అని పత్తి క్షేత్రాలు నీట మునిగాయి తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పడ్డాక పూర్తిస్థాయిలో సర్వే చేస్తామని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. కల్వకుర్తి మండలం మార్చాల, కురుమిద్ద, లింగంపల్లి, జిల్లెల్ల యంగంపల్లి గ్రామాలలో భారీ వరద నీరు రావడంతో వాగులు పరివాహక ప్రాంతాలలో పంటలు నీట మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారు. రైతులు మాట్లాడుతూ కష్టపడి పంటలకు అప్పులు తెచ్చి పంటలు వేస్తే పంట చేతికోచ్చే సమయంలో భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయినట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి రైతులకు అండగా ఉండాలని కోరుతున్నారు.

# గట్టు కాడి పల్లి పాఠశాలను సందర్శించిన ఎంఇఒ



**ఖిల్లా ఘనపురం, నవంబర్, 07, (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల పరిధిలోని గట్టు కాడి పల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం మండల విద్యాధికారి జయశంకర్ సందర్శించారు. విద్యార్థుల విద్యా ప్రమాణలపై తెలుగు, ఇంగ్లీష్, గణితం, పై పరిశీలించటం జరిగింది,విద్యార్థుల చదువు పట్ల ఆసక్తి పెంచుకోవాలని క్రమశిక్షణ తో విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచనలు చేశారు అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

# స్కూలు ప్రవేశ ద్వారం దగ్గర దెబ్బతిన్న రోడ్డు

- ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు



**ఊరుకొండ నవంబర్ 0 7, (జనం సాక్షి)**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఉరుకొండ మండలంలోని ఉరుకొండ పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రవేశ ద్వారం దగ్గర రోడ్డు పూర్తిగా గుంతల మాయమైంది. విద్యార్థుల కు, ఉపాధ్యాయులకు ప్రమాదాన్ని కలిగిస్తుంది.స్కూలు విద్యార్థులు రోడ్డు దెబ్బతినడం వల్ల ప్రమాదాలను ఎదుర్కొంటున్నారు, ముఖ్యంగా వర్షాకాలంలో పాడైన రోడ్ల వల్ల చాలామంది పిల్లలు జారిపోవడం, గాయపడడం ఎక్కువగా జరుగుతుంది. ప్రధాన ద్వారం వద్ద ప్రమాదం ఉంది. భారీ వర్షం వల్ల రోడ్డు మరింత ప్రమాదంగా మరింది. మెయిన్ గేటు దగ్గర పెద్ద గొయ్యి ఉండడంతో పిల్లలకు ఏం ప్రమాదం జరుగుతుందని తల్లిదండ్రులు భయపడుతున్నారు.

మరమ్మతులు త్వరగా చేయాలని తల్లిదండ్రులు, స్కూల్ కమిటీలు, సోషల్ యాక్టివిస్టులు అభ్యర్థిస్తున్నారు.సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్య కమిటీ, స్థానిక తాజా మాజీ ప్రజా ప్రతినిధులు రిపేర్ కోసం చర్యలు తీసుకునేలా స్కూల్ కమిటీల ద్వారా అధికారులకు విజ్ఞప్తి చేసి త్వరగా సమస్యను పరిష్కరించాలని తల్లిదండ్రులు విద్యార్థులు కోరుతున్నారు.

# సేంద్రియ వ్యవసాయంతో ఆరోగ్యానికి మేలు

**నంగునూరు నవంబర్ 7(జనం సాక్షి)**

సేంద్రియ వ్యవసాయం తనే ఆరోగ్యానికి మేలు జారుతుందని యువ రైతు వంగ రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. నంగునూరు మండలం ముంద్రాయి గ్రామంలో గల వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్గానిక్ వ్యవసాయ క్షేత్రాన్ని పాఠశాల విద్యార్థులు శుక్రవారం సందర్శిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్గానిక్ విధానంలో సాగు చేసిన వివిధ పంటలను చూపుతూ ఆర్గానిక్ వ్యవసాయంతో కలిగే ప్రయోజనాలను రాజేశ్వర్ రెడ్డి విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలుగా ఆర్గానిక్ విధానంలో సాగు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆర్గానిక్ వ్యవసాయం అత్యంత అవసరం అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# కడవేరుగు రోడ్డుకు మరమ్మతులు చేయరు..?

**- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**

**చేర్యాల నవంబర్ 07, (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని కడవేరుగు-నాగపురి రహదారి కోతలకు గురై ప్రమాదాలకు నిలయంగా మారిందని అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. శుక్రవారం కోతకు గురైన రోడ్డును సిపిఐ నాయ కులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేర్యాల పట్టణ కేంద్రం నుండి కడవేర్గు-నాగపురి గ్రామానికి వెళ్లే రహదారి ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా రహదారి పూర్తిగా గుంతల మయంగా మారడంతో నిత్యం రోడ్డుపై ప్రయాణించే వాహన దారులకు ఇబ్బంది కరంగా మారింది. రోడ్డు ఇరువైపులా, మధ్య భాగంలో గుంతలు ఏర్పడి నీరు నిండిపోవడంతో వాహనదారులు గుంతలో పడి ప్రమాదాలకు గురై ఎంతో మందికి గాయా లైన సంఘటనలు నెలకొన్నాయి. ప్రయాణం చేయాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని వాహనదారులు



భయాందోళనకు గురవుతు న్నారు. వర్షాల కారణంగా రహదారి కోతకు గురవడంతో రాత్రి వేళల్లో ఆదమరిస్తే అంతే అని వాహనదారులు



బెంబేలు పడుతున్నా రు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి గుంతల మయమైన రహదారికి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాల యాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, వలబోజు నర్సింహా చారి, నంగి కరుణాకర్, నర్సిరెడ్డి, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఏడు క్వింటాళ్ల పత్తి కొనుగోలు పరిమితిని ఎత్తివేయాలి

**మాగనూరు నవంబర్ 7( జనం సాక్షి)**



పత్తి రైతుల నుండి ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామనే పరిమితిని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూర్ ఆంజనేయులు డిమాండ్ చేశారు. శు క్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రతి రైతు నుండి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేయవలసి ఉండగ, సిసిఐ కేంద్రాలు ఏడు క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పడం సరైనది కాదన్నారు.కాపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ 7 క్వింటాళ్ళ కు పరిమితం చేశారని, మరి మిగతా పంటను ఎవరు కొనుగోలు చేస్తారని ప్రశ్నించారు. మధ్య దళారుల దోపిడీకి రైతులను బలి చేయడానికే ఇటువంటి పద్ధతులు అనుసరిస్తున్నారని విమర్శించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అధికారుల నిర్లక్ష్యానికి రైతాంగం తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మరోవైపు తేమ శాతం ఏక్కువ ఉందనే పేరుతో రైతుల నుండి పత్తిని సేకరించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శిం చారు. కేంద్ర ప్రభుత్వం రైతుల నుండి పూర్తిస్థాయిలో పత్తిని కొనుగోలు చేయకుండా, ఇదే సమయంలో పత్తి దిగుమతులపై సుంకాలను ఎత్తివేయడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం పత్తి కొనుగో లుపై స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి సీసీఐ కొనుగోలు కేంద్రం దగ్గర పూర్తిస్థాయిలో ప్రత్తి పంటను కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వకపోవడం వల్ల రైతుల నిరంతరం ఆందోళన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు ఆలస్యం అయ్యే కొద్ది వాతావరణం మార్పుల వల్ల వర్షాలు వస్తే పత్తి నాణ్యత దెబ్బతింటుందని,దీన్ని మరొక కోర్రిగా చూపించి రైతులను ఇబ్బంది చేసే అవకాశాలు ఉన్నాయని అన్నారు. కాబట్టి తక్షణమే జిల్లా లోని మూడు సీసీ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలును వేగవంతం చేయాలని,ప్రతి రైతు దగ్గర 12 క్వింటాళ్ళు కొనుగోలు చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో రైతులను కలుపుకొని ఆందోళనలకు సిద్ధం అవుతామని హెచ్చరించారు.

# ఖిల్లాలో ఘనంగా వందేమాతరం గేయం



**ఖిల్లా ఘనపురం, నవంబర్, 07 (జనం సాక్షి ) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక ప్రయాణికుల ప్రాంగణంలో శు క్రవారం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ అద్వర్యం లో వందే మాతరం గేయాన్ని రచించి నేటికీ 150 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా వందే మాతరం స్థానిక గ్రామస్థులతో కలసి గీత ఆలాపన చేయడం జరిగింది అనంతరం బిజెపి మండల అధ్యక్షులు బుచ్చి బాబు గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ డి. సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి సి. గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రవీంద్ర చారి, మండల యువమోర్చ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, నాయకులు బెస్తగోపాల్, శ్రీకాంత్, ఆంజనే యులు, వివేక్, చంద్రయ్య, మురళీకృష్ణ, శతాయువు, శ్రీనివాసులు, బాలస్వామి, మాస్టర్ ధ్యానకేంద్ర ప్రచారక్ దీర్ఘాయువు, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డుకు మరమ్మతులు



**-మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్**

**వెల్దండ నవంబర్ 07 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రము నుండి అల్లం తోట బావి తండా, పోతెపల్లికి వెళ్లే రోడ్డు గత కొన్ని రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు, భారీ వరదలకు రోడ్డు అంతా పలుచోట్ల గుంతలు ఏర్పడి పూర్తిగా దెబ్బతిన్నాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురు కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ తన సొంత నిధులతో జెసిబి సహాయంతో తక్షణమే గుంతలను పూడ్చివేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కాడురామ్ నాయక్, మాజీ సర్పంచ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ శ్రీను, ఇస్లావత్ శంకర్, ఇస్లావత్, పోతేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళుండి చూడలేని గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరవాలి

### విద్యార్థి సంఘాలు







**వనపర్తి బ్యూరో నవంబర్ 7 జనంసాక్షి**
కళ్ళుండి చూడలేని గుడ్డి ప్రభుత్వం కళ్ళు తెరిచి విద్యార్థుల గోస చూడాలని ఏఐఎస్ఎఫ్, బీసీ విద్యార్థి సంఘం, పిడిఎస్‌యు, టిఆర్ఎస్ వి,ఎంఎస్ఎఫ్, బిఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వచ్చి గుడ్డి ప్రభుత్వం కళ్లు తెరవాలని అక్కడ కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపి అనంతరం అంబేద్కర్ కు వినతి పత్రం అందించారు. పలు విద్యార్థి సంఘాల నాయకులు రమేష్, అరవింద్, గణేష్, హేమంత్ , పరశురాములు, లక్ష్మణ్, నరేష్ లు మాట్లాడుతూ విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్‌లు గత ఐదు ఆరు సంవత్సరాలుగా రాక ప్రైవేటు కళాశాలలు మూత వేయడంతో విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని ఈ యొక్క రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మరిచి విద్యార్థులకు చెల్లించవలసిన ఆర్టిఎఫ్ ఎం టి ఎఫ్ విడుదల చేయకుండా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమయ్యే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు. ఈ ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉండే 8300 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించి విద్యా వ్యవస్థను గాడిలో పెట్టకపోతే విద్యార్థులందరూ రానున్న కాలంలో రోడ్లమీదకు వచ్చి ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తారని హెచ్చరించారు. ఈ కళ్ళుండి చూడలేని కబోది ప్రభుత్వం ఓట్ల కోసం సీట్ల కోసం పాకులాడుతుందే కానీ దేశ భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యారంగాన్ని విస్మరిస్తున్నారని దీనికి కారణమైన ప్రజాప్రతినిధులను రోడ్లమీద తిరగనియ్యరని, తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, లేని పక్షాన పోరాటాలు ఉధృతమైతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థి సంఘాల నాయకులు నరేష్, వంశీ, గోపాలకృష్ణ, సూర్యవంశం గిరి, అరవింద్, బన్నీ,దినేష్, ప్రదీప్ కుమార్, రాజు వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జ్ఞాన సరస్వతి దేవాలయంలో భక్తిశ్రద్ధలతో లలిత పారాయణ పఠనం

**నాగర్ కర్నూల్, నవంబర్ 7(జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం సమీపంలోని కొల్లాపూర్ చౌరస్తా దగ్గరలో గల శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో కార్తీక శుక్రవారం నాడు సామూహిక లలిత సహస్రనామ పారాయణం, మణిద్వీప వర్ణన పారాయణ పఠనం మహిళా భక్తులచే భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు పి. నవీన్ కుమార్ శర్మ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నాడు ఉదయం 11 గంటలకు దేవాలయంలో శ్రీ జ్ఞాన సరస్వతి లలితా సహస్ర నామ పారాయణ కమిటీ మహిళా భక్తులచే లలితా సహస్రనామాలు, మణిద్వీప వర్ణన, లింగాష్టకం సామూహికంగా పారాయణం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులందరిచే సామూహికంగా కుంకుమార్చన శాస్త్రోక్తంగా వేదమంత్ర చరణల మధ్య నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పూజలలో భక్తులందరికీ వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదలతో పాటు నిత్య అన్నప్రసాద శాలలో అన్నప్రసాద పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పారాయణ కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## టిప్పర్ పట్టివేత : ఎస్ఐ



**పాపన్నపేట, నవంబర్ 7 (జనంసాక్షి) :**
ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న టిప్పర్ ను పట్టుకొని ఠాణాకు తరలించినట్లు పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. వివరాలు ఇలా.. మెదక్ వైపు నుంచి పాపన్నపేట వైపు ఎలాంటి అనుమతులు లేకుండా టిప్పర్ ఇసుక రవాణా చేస్తుందని పక్కా సమాచారం తెలియడంతో గురువారం రాత్రి సిబ్బందితో కలిసి వెళ్లి కుర్తివాడ గ్రామ శివారులో టిప్పర్ ను పట్టుకొని ఠాణా కు తరలించి,కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు. అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## ధాన్యం అరబెట్టడం ప్రమాదకరం : జిల్లా ఎస్పీ



**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 7 (జనం సాక్షి):**
రహదారులపై వరి ధాన్యం ఆరబెట్టడం ప్రమాదకరమని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఎస్పీ మాట్లాడుతూ కొంతమంది రైతులు వరి ధాన్యాన్ని రహదారులపై అరబెట్టడం వలన ఇరుకుగా మరి ప్రమాదాలు జరుగుతున్నాయి. అదేవిధంగా ధాన్యం చుట్టూ రాళ్లు పెట్టడం, బ్లాక్ పాలిథిన్ కవర్లతో కప్పడం వలన రాత్రి వేళల్లో వాహన దారులు అవి గమనించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఇప్పటికే కొన్ని చోట్ల ఈ విధంగా ఘటనలు చోటుచేసుకు న్నాయని పేర్కొన్నారు. రహదారులపై ధాన్యం అరబెట్టడం ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు అని అన్నారు. కావున రైతులు గ్రామ పంచాయతీ ప్రాంగణాలు, ఖాళీ ప్రదేశాలు లేదా రహదారులకు దూరంగా ఉన్న సురక్షిత ప్రదేశాలను ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు.

# ప్రభుత్వ విద్య సంస్థలలో ఉచిత కూరగాయల విత్తనాల పంపిణీ



**గట్టు, నవంబర్ 7 (జనం సాక్షి)**
గట్టు మండలంపెంచికలపాడు గ్రామములో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో,అంగన్వాడి కేంద్రాలలో భవిష్య భారత్ ఎల్‌టిఐ మైండ్ ట్రీ ఆధ్వర్యంలో ఉచితంగా కూరగాయ విత్తనాల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ కోఆర్డినేటర్ హాలింపాష, ప్రోగ్రామ్ సపోర్టివ్ ఆఫీసర్ మునిస్వామి మాట్లాడుతూ పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలతో కూరగాయల విత్తనాలు పంపిణీ కార్యక్రమాలు విద్యార్థులకు పోషకాలు లభించాలని నాణ్యమైన కూరగాయలు ఇవ్వడం ద్వారా పోషకలు విద్యార్థులకు అందుతాయని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు ఈ కూరగాయల విత్తనాల పంపిణీ కార్యక్రమల్లో భాగంగా ముఖ్యంగా టమాటా, వంకాయ, బెండ, మిర్చి, క్యారెట్, క్యాబేజీ, కొత్తిమీర,పాలకూర, దోసకాయ, వంటి కూరగాయల విత్తనాలను ఇక్కడ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానికంగా తమ తోటల్లో కూరగాయల పెంపకం జరగడం,



పోషణలో సహాయం కలుగుతుంది కాబట్టి, కూరగాయల విత్తనాలు పంపిణి కార్యక్రమాలు పాఠశాలల్లో అంగన్వాడీ సెంటర్లకు చేయడం అంటే ప్రభుత్వ వ్యవసాయ, ఆరోగ్య శాఖల కలసి పిల్లల పోషణ, వృద్ధికి అనుగుణంగా , విత్తనాలను పాటు పంపిణీ చేస్తూ, విద్యార్థులు, నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ బట్,రమేష్, జ్యోతి, మద్దిలేటి, నక్క తిప్పన్న అంగన్వాడీ టీచర్ సుజాత, నిస్సర్ పాలుగోన్నారు.

## జిల్లా యువజన ఉత్సవాల్లో మక్తల్ డీగ్రీ విద్యార్థుల ప్రతిభ

**మక్తల్, నవంబర్ 07 (జనంసాక్షి)**
నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి యువజన ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన జానపద నృత్య విభాగంలో మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొని ఇందు ప్రియ ప్రథమ బహుమతి, కవిత ద్వితీయ బహుమతి గెలుపొందారు. అదేవిధంగా చిత్రలేఖనం పోటీలో కళాశాల విద్యార్థి హరి ప్రసాద్ మొదటి బహుమతి గెలుపొందాడు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఈ నారాయణ గౌడ్, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.



# స్వాతంత్ర్య ఉద్యమానికి ఊపిరి 'వందేమాతరం'

గేయానికి 150 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు నాగర్ కర్నూల్ కలెక్టరేట్ ఐడిఓసి ప్రధాన సమావేశ మందిరంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధ్యక్షతన అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం అన్ని శాఖల అధికారులు సిబ్బందితో కలిసి సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జాతీయ గీతం వందేమాతరానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమా తర గీతం 150 సంవత్సరాల వేడుకలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు.ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేం దుకు, భారతదేశ చరిత్రలో వందే మాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోరాట స్ఫూర్తిని రగిలించిన వందేమాతరం**

**జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 7(జనం సాక్షి):**
స్వాతంత్ర్య ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన జాతీయ గేయం "వందేమాతరం" సామూహిక గీతాలాపన కార్యక్రమం శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండులో ఘనంగా నిర్వహించబడింది. బంకిమ్ చంద్ర చటర్జీ గారు రచించిన ఈ గేయానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, మెదక్ టౌన్, మెదక్ రూరల్, హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి ఉద్దేశంతో అందరూ సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించి దేశభక్తి సందేశాన్ని పంపించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ ు భారత స్వాతంత్ర్య సమరంలో 'వందేమాతరం' గేయం అనేకమందిలో పోరాట స్ఫూర్తిని నింపింది. ఈ గేయం దేశభక్తి, ఐక్యత, త్యాగం వంటి విలువలను ప్రతిబింబిస్తుంది. ప్రతి ఒక్కరు ఈ విలువలను మనసులో ఉంచుకొని ప్రజల సేవలో నిబద్ధతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్ర బోస్, రంగా నాయక్ , సీఐలు రాజశేఖర్ రెడ్డి, సందీప్ రెడ్డి , కృష్ణ మూర్తి ,జర్జ , శైలందర్ రామకృష్ణ, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

**పాపన్నపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో** సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ గేయాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ సతీష్ కుమార్,ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్,తెలుగు ఉపాధ్యాయులు మంగ నర్సింలు విద్యార్థులకు గీతం సారాంశాన్ని వివరించారు. పాఠశాల ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, ఉపాధ్యాయు లు.. భట్టు నాగరాజు,రియాజ్,మోహన్ రావు,వేణుగోపాల్ రెడ్డి, రవికాంత్,సుభాష్,పద్మ,జాకీర,రజిత,లక్ష్మీ, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ దేవీదాస్ తదితరులు పాల్గొన్నారు.




**జాతిని స్వాతంత్రోద్యమం వైపు ఉత్తేజపరిచిన గీతం వందేమాతరం**

**- కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి**



**మెదక్, నవంబర్ 7 (జనం సాక్షి):**
స్వాతంత్రోద్యమంలో వందేమాతర గేయం ప్రజల్లో స్ఫూర్తి నింపిందని కొల్చారం తహసిల్దార్ శ్రీనివాస్ చారి అన్నారు.



మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వందేమాతర గీతం ఆలపించి వందేమాతర గీతం ఆలపించి 150 సంవత్స రాలు పూర్తయిన సందర్భంగా కొల్చారంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో నిర్వహించిన వందేమాతర గీతం ఆలాపన కార్యక్రమానికి కొల్చారం తహసిల్దార్ శ్రీనివాసా చారి, డిప్యూటీ తహసిల్దార్ నాగవర్ధన్, కొల్చారం ఎస్సై మహమ్మద్ మొయినుద్దీన్, మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాసాచారి మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం బెంగాలీ రచయిత బకిం చంద్ర చటర్జీ రచించిన ఆనంద్ మట్ నవల నుండి వందేమాతరం గేయాన్ని తీసుకొని స్వాతంత్ర ఉద్యమం లో పాడారన్నారు. ఈ గీతం స్వాతంత్రోద్యమానికి శక్తినిచ్చిన గీతం అన్నారు. జాతిని స్వాతంత్ర ఉద్యమం వైపు ఉత్తేజపరిచిన గీతం అన్నారు. స్వతంత్ర సమరయోధులు జైలు లలో కూడా వందేమాతర గీతం ఆలపించి ఉత్తేజం పొందారన్నారు అలాంటి గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాడవాడల వందేమాతర గీతం ఆలాపించేలా ప్రత్యేక కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. నాటి స్వతంత్ర సమరయోధులకు స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయడం కోసమే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అనురాధతో పాటు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సిబ్బంది, విద్యార్థినిలు, పోలీస్ సిబ్బంది, ఆయా శాఖల అధికారులు పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు. అలాగే కొల్చారం మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో వందేమాతర గీతాన్ని ఆలపించారు.

**ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గురువును దేశభక్తిని ప్రేమించాలి**

**- తూప్రాన్ డిఎస్పి నరేంద్ర గౌడ్**

**తూప్రాన్ నవంబర్7( జనం సాక్షి):**
ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గురువులను దేశాన్ని గౌరవించాలని చూపండి ఎస్పీ నరేంద్ర గౌడ్ తెలిపారు తూప్రాన్ గీతా స్కూల్లో వందేమాతర గీతం గీతం 150 సంవత్సరాలు వందేమాతరం ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలని అన్నారు. భారత స్వాతంత్రోద్యమానికి






ఊపిరులూదిన వందేమాతర గీతం విరచితమై నూట యాభై ఏళ్ళు పూర్తయిన సందర్భంగా గీతా స్కూల్లో జరిగిన వందేమాతరం వేడుకలకు తూప్రాన్ డివిజన్ పోలీస్ అధికారి శ్రీ నరేందర్ గౌడ్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలన్నారు. వందేమా తర గీతం కోట్లాది దేశ ప్రజలలో స్వాతంత్రోద్యమ కాంక్షను రగిలించిందని అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల్ని,గురువుల్ని,దేశాన్ని గౌరవించాల న్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సి. ఐ.రంగ కృష్ణ, ఎస్ఐలు యాదగిరి,కుమారి జ్యోతి, పాఠశాల కరస్పాండెంట్ పి .రామాంజనేయులు, చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు రాఘవేందర్ గౌడ్, నారాయణ గుప్త,ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్ , వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. తూప్రాన్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డివో జయచంద్ర రెడ్డి తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో వందేమాతర కార్యక్రమాన్ని నిర్వహించారు .

**నాగర్ కర్నూల్ జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు**



**నాగర్ కర్నూల్, నవంబర్ 7(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా ఓల్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్ నందు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్ ఆధ్వర్యంలో



వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు గాను కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు జిల్లా పోలీస్ ఆఫీసర్స్ చే వందేమాతరం గీతాన్ని పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్, ఎస్బిఐ కనకయ్య, డిసిఆర్బిసిఐ ఉపేందర్ రావు, నాగర్ కర్నూల్ సిఐ అశోక్ రెడ్డి, ఆర్ఐ జగన్, నాగర్ కర్నూల్ ఎస్సై గోవర్ధన్, ఆర్ఎస్ఐలు గౌస్పాషా, శివాజీ లతోపాటు దాదాపుగా 200 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**బిజెవైఎం ఆధ్వర్యంలో సామూహిక గీతాలాపన**

**నారాయణపేట నవంబర్ 7(జనం సాక్షి):** వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తాలో సామూహిక గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించుకొని భారతీయ





జనతా పార్టీ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు జాజాపూర్ మణిశంకర్ మాట్లాడారు. కేంద్ర సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, జేఏసీ నాయకులు వెంకటయ్య ,బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు మదన్, సాయి బన్న, భారతీయ జనతా యువ మోర్చా నాయకులు పళ్ళ రఘు, చేతన్, డీలర్ మణి, బాలకృష్ణ, నవీన్, అరవింద్, అంజి, త్రిశాంక్, రవి మీస్కిన్, మహేష్, అక్కడున్నవ్యాపారులు, పాదచారులు, వాహనదారులు,ప్రజానీకం పాల్గొన్నారు.

**జిల్లా పోలీసు కార్యాలయంలో గీతాలాపన**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 7(జనం సాక్షి):**
వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంతో పాటు అన్ని పోలీస్ స్టేషన్లలో ఉదయం 10:00 గంటలకు వందేమాతరం గీతాన్ని గౌరవప్రదంగా ఆలపించారు. ఈ సందర్భంగా సి ఐ శివ శంకర్,ఆర్ ఐ నరసింహ ల ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాల యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని దేశభక్తి భావాలతో వందేమాతరం గీతాన్ని పాడారు. ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, నరేష్ పురుషోత్తం, శివ శంకర్ మద్దయ్య, శిరీష,గాయత్రి, సిబంది తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో**



**శ్రీరంగాపూర్ నవంబర్ 7 జనం సాక్షి**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో భారత స్వాతంత్ర ఉద్యమానికి ఊపిరి పోసిన వందేమాతర గీతాన్ని 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో సమైక్యంగా ఆలపించడం జరిగినది. అనంతరం తాసిల్దార్ రాజు మాట్లాడారు.

**మల్దకల్ పాఠశాలలో**



మల్దకల్ నవంబర్ 7 (జనంసాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వందేమాతరం 150వ సంవత్సర వేడుకల సందర్భంగా భారతదేశ హౌన్నత్యాన్ని పెంపొందించడానికి సామూహిక వందేమాతరం ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిపి ఉదయం 10 గంటలకుపాఠశాల ఆవరణంలో వందేమాతరం గేయాన్ని ఆలపించారు.



# 108 ఉద్యోగి కుటుంబానికి రూ.11 లక్షల పరిహారం

## అందజేసిన జీవీకే సంస్థ అధికారులు

**నారాయణపేట నవంబర్7(జనం సాక్షి) :** జీవీకే ఈఎంఆర్ఐ 108 సేవల్లో విధి నిర్వాహణలో ప్రమాదానికి గురై మరణించిన అభంగాపురం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తూ శ్రీనివాస్ 2024 మే 5న రోడ్డు ప్రమాదానికి గురై, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 2024 మే 8న దురదృష్టవశాత్తు మరణించారు. మృతుడి కుటుంబానికి ఇప్పటికే జీవీకే కంపెనీ తరఫున 11 లక్షల పరిహారం అందజేయబడింది.108 అంబు లెన్స్ సర్వీస్ ల స్టేట్ హెడ్ బి.సుధాకర్ , హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ ఆదేశాల మేరకు, హెచ్ఆర్ విభాగం తరఫున రవీందర్ హైదరాబాద్ ఈఎస్ఐ కార్యాలయాన్ని సంప్రదించి, మృతుడి భార్య, తల్లి మరియు ఇద్దరు పిల్లలకు ప్రతినెల పెన్షన్ అందే



విధంగా చర్యలు చేపట్టారు.శుక్రవారం చిక్కడపల్లి బ్రాంచ్ ఈఎస్ఐ కార్యాలయంలో బ్రాంచ్ మేనేజర్ బాల సూరి ఆధ్వర్యంలో, మృతుడి భార్య కురుమమ్మ, తల్లి బసమ్మ మరియు పిల్లల సమక్షంలో పెన్షన్ సర్టిఫికేట్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవికుమార్ ప్రత్యేక చొరవ తీసుకొని, కుటుంబ సభ్యులకు పెన్షన్ ఇప్పించడంలో వారి పాత్ర ఎంతగానో ఉందని కుటుంబ సభ్యులు తెలియజేశారు. నవంబర్ నెల నుండి కుటుంబ సభ్యులైన నలుగురికి ఈఎస్ఐ తరఫున ప్రతినెల పెన్షన్‌అందజేయబడుతుంది. కుటుంబ సభ్యులకు పింఛన్ కోసం కృషి చేసిన స్టేట్ హెడ్ బి. సుధాకర్ , హెచ్ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ గారికి, హెచ్ఆర్ రవీందర్ , ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవి, ఎగ్జిక్యూటివ్ రాఘవేందర్ కుటుంబ సభ్యులు 108 ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## రూ:20 లక్షలతో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**న్యాల్ కల్, నవంబర్ 07, (జనం సాక్షి) :** నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన పనుల కోసం శంకుస్థాపన చేశారు. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులు, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ చొరవతో రూ:20లక్షలతో మండలంలోని మెటల్ కుంట గ్రామంలో గురువారం పనులను ప్రారంభించారు. జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిలు పనులను ప్రారంభించారు. దశాబ్దాల కాలంగా గ్రామంలో ప్రత్యేకంగా గ్రామ పంచాయతీ భవనం లేకపోవడంతో సభలు, సమావేశాలు, తదితర కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ అధికారులు, గ్రామస్తులు తరచుగా ఇబ్బందులకు గురయ్యేవారు. ఎట్టకేలకు నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. అధికార పార్టీ శ్రేణులు శ్రీనివాస్ రెడ్డి, తుకారాం గౌడ్, జగన్, మాణిక్ రెడ్డి, పాండు రంగారెడ్డి, రాజు రెడ్డి, మహిపాల్, సంగన్న, అశోక్, బాబు, శ్రీకాంత్, డేవిడ్, సాల్మన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమినొద్దిన్ ఆవులియా ఉర్సు వేడుకలు ప్రారంభం




**ఊర్కొండ నవంబర్ 07, (జనం సాక్షి)**
నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండల పరిధిలోని ఊర్కొండపేట అమినొద్దిన్ ఆవులియా(ర.ఆ)121వ ఉర్సు వేడుకలుశనివారం రొజు ప్రారంభం కానున్నాయని జయప్రదం చేయాలని దర్గా కమిటీ సభ్యులు పేర్కొన్నారు.నేడు సాయంత్రం 6గంటలకు గంధోత్సవం, వవంబర్ 9న రాత్రి 7 గంటలకు దీపా రాధన,10న ఉదయం 10 గంటలకు ఖత్మె ఖురాన్ ఉంటుందని దర్గా కమిటీ సభ్యులు అన్నారు.గంధోత్సవం గ్రామంలోని మహబూబ్ సబ్బాని దర్గా నుంచి బాజాభజంత్రీల నడుమ దర్గాకు చేరుకుంటుందని భక్తులు,ప్రజలు తరలివచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారని అధిక సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొనాలని కోరారు.

# ఆయిల్‌ను మనం దిగుమతి నుంచి ఎగుమతి చేసే స్థాయికీ చేరుకోవాలి

**శివ్వంపేట నవంబర్ 7 జనంసాక్షి :** ఇతర దేశాల నుండి మనం వంట ఆయిల్ నీ దిగుమతి చేసుకోకుండా మనం ఎగుమతి చేసే స్థాయికీ చేరుకోవాలని, దేశానికే సరిపడా ఆయిల్‌ని మనం పెంపోందించుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ సింగ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో శుక్రవారం ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు సొసైటీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ప్రతాప్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటలు పెట్టడం వలన మూడు సంవత్సరాల తర్వాత ఒక ఎకరాకు నెలకు 20వేల రూపాయలు సంపాదించుకోవచ్చునన్నారు. అలాగే ఈ మూడు సంవత్సరాలు మొక్కలు చిన్నగా ఉన్నందువలన ప్రత్యామ్నాయ పంటలు కూడా ఆ తోటలో వేసుకొని రైతులు సాగు చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావొచ్చునన్నారు. మొక్కలకు డ్రిప్



సబ్సిడీ ఉన్నందువలన సద్వినియోగం చేసుకోగలరని ప్రతాప్ సింగ్ రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో లీవ్ ఫామ్ రిసోర్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ టెక్నికల్ డైరెక్టర్ రంగనాయకులు ప్యాక్స్ చైర్మన్ వెంకట్ రాంరెడ్డి, జిల్లా సహకార కార్యాలయం జూనియర్ ఇన్స్పెక్టర్ భరత్, మోహన్‌లు, ఏవో లావణ్య సీఈవో మధు యాదవ్, ఏఈవోలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆరాధన ఉత్సవాలకు ముస్తాబైనా అవదూత మఠం

**నారాయణపేట నవంబర్ 7(జనం సాక్షి):**
జిల్లా కేంద్రంలోని సద్గురు అవధూత నరసింహస్వామి మఠంలో ఈనెల 9వ,తేది స్వామివారి 134వ ఆరాధన మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వహించేందుకు మఠంకు రంగులు వేసి విద్యుత్ దీపాతో అలంకరించి ఆరాధన మహోత్సవాలకు సిద్ధం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ స్వామివారి ఆరాధన మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని 9వ తేదీ ఆదివారం ఉదయం పాదపూజతో పాటు మహా అభిషేకం అలంకరణ మధ్యాహ్నం 12 గంటలకు పల్లకి సేవ అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## కృష్ణ బ్రిడ్జ్ శాశ్వత చెక్‌పోస్ట్‌లో మక్తల్ సీఐ ఆకస్మిక తనిఖీ



**కృష్ణ, నవంబర్ 7 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలోని కృష్ణ బ్రిడ్జ్ శాశ్వత చెక్‌పోస్ట్ ను మక్తల్ సీఐ రామ్‌లాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేసి, డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు, హెల్మెట్ వినియోగం, వాహనాలలో తనిఖీలో నిబంధనలు పాటించడం వంటి అంశాలను పరిశీలించారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, నేర నియంత్రణ దృష్ట్యా ఇలాంటి తనిఖీలు నిరంతరంగా కొనసాగనున్నాయని అలాగే కర్ణాటక రాష్ట్రంలో నుండి జిల్లాలోకి అనుమానాస్పదంగా ఎలాంటి వస్తువులు తరలించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నియమాలు, చట్టాలను కచ్చితంగా పాటించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చేపడుతున్న ఈ చర్యలకు సహకరించాలని సీఐ తెలిపారు.

## ఘనంగా ఇందిరమ్మ ఇల్లుకు భూమిపూజ

**- హాజరైన వెంకట్ రాంరెడ్డి**

**శివ్వంపేట నవంబర్ 7 జనంసాక్షి :** పేదవారి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని శివంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి పేర్కొన్నారు. శివ్వంపేట మండలం కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన కర్ణం ప్రవీణ్ కు కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో ఇటీవల ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యింది. శుక్రవారం జరిగిన ఆ ఇంటి భూమి పూజ కార్యక్రమానికి పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సీఎం కేసీఆర్ అల్లుడు వస్తే యెడ పండుకుంటాడు, అనీ బతకాని కొట్టి, ఇప్పుడు ఎక్కడ పండుకున్నాడని విమర్శించారు. అధికారం పోయిన కేసిఆర్, కేటీఆర్ లకు అహంకారం పోలేదని వారి యొక్క పిచ్చి మాటలతోనే తెలంగాణ ప్రజలను మభ్య పెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గుణాల రాములు గౌడ్, ఉప్పరి సంతోష్ కుమార్, కర్ణం రామకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

- మంత్రి జూపల్లి కృష్ణారావు

**వీపనగండ్ల, నవంబర్ 8 (జనం సాక్షి)**
ఈనెల 17వ తేదీన జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపు తథ్యమని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొల్లాపూర్ నియోజక వర్గ వలస ప్రాంత ప్రజల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల సర్వేలలో కాంగ్రెస్ గెలుపుకే ప్రజలు ప్రాముఖ్యత ఇచ్చినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రిలో రెండవ ఆపరేషన్ విజయవంతం

- సంతోష వ్యక్తం చేసిన లోకేష్ కుటుంబ సభ్యులు



**మానవపాడు, నవంబర్ 07 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలోని 100 పడకల ఆసుపత్రిలో మొట్టమొదటి సిజేరియన్ ఆపరేషన్ విజయవంతమైందని డాక్టర్లు తెలిపారు. మండల పరిధిలోని చిన్న అందలపాడు గ్రామానికి చెందిన జయలక్ష్మి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. డాక్టర్ సుహానా ఈ సీజరియన్ నిర్వహించగా, తల్లి బిడ్డకు క్షేమంగా ఉన్నారని డాక్టర్ ఆర్ఎం అమీర్ శుక్రవారం తెలిపారు. డిసి హెచ్ఎస్ డాక్టర్ రమేష్ చంద్ర సహకా రంతో ఈ ఘనత సాధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జయలక్ష్మి భర్త లోకేష్ మాట్లాడుతూ.. అలంపూర్ చౌరస్తాలోని వంద పడకల ఆసుపత్రిలో ఆపరేషన్లు విజయవంతం అవ్వడానికి కృషి చేస్తున్న డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజలకు వంద పడకల ఆసుపత్రి గొప్ప వరమని ఆయన మాటల్లో కొనియాడారు.

## 10న మధ్యాహ్న భోజనం బంద్

**మల్దకల్ నవంబర్ 7 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్నం భోజన వర్కర్స్ యూనియన్ సంఘము ఆధ్వర్యంలో అన్ని పాఠశాలలో నవంబర్ 10వ తేదీన అన్ని పాఠశాలలో బందుకుపిలుపునిచ్చారు. మధ్యాహ్న వంట బందు చేసి నిరసన చేయాలని శు క్రవారం మల్దకల్ ఎంఈఓకి 10 తారీకు రోజున బంద్ కు సంబంధించిన వినతి పత్రం అందజేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 9 నెలల బిల్లులు పెండింగ్లో ఉన్న పట్టించుకోని అధికారులు కొన్ని జిల్లాలో ఆగస్టు నెల వరకు బిల్లులు మంజూరైనప్పటికి గద్వాల జిల్లాలో ఇంతవరకు బిల్లులు విడుదల కాలేదని,గుడ్డు బిల్లుకు సంబంధించి దాదాపుగా సంవత్సరం కావస్తున్న బిల్స్ చెల్లించ లేదన్నారు. కావున మధ్యాహ్నం భోజనం వర్కర్స్ అందరూ కూడా సోమవారం రోజు కలెక్టర్ ఆఫీస్ కొచ్చి సమ్మెను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం వర్కర్స్ జిల్లా అధ్యక్షుల చాంద్ పాషా,ఎండిపాషా హరీష్ ,రాజు,శివ,ప్రేమ రాజు,పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

సర్వేనెంబర్ 630 లో ప్రభుత్వ భూముల పరిశీలన
మున్సిపల్ అధికారుల తీరుపై మండిపాటు

- తహసిల్దార్ వెంకటేష్

**అమీన్పూర్, నవంబర్ 7 (జనం సాక్షి)**
ప్రభుత్వ భూములను ఆక్రమించాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ వెంకటేష్ హెచ్చరించారు. శుక్రవారం అమీన్పూర్ పట్టణంలోని సర్వే నంబర్ 630 లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆయన పరిశీలించారు. సర్వే నంబర్ 630 లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిని తొలగించేందుకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపల్ నర్సరీ కోసం కేటాయించిన స్థలంలో కబ్జాలు అవుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆరోపించారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి కమిషనర్ స్పందించకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులపై జిల్లా కలెక్టర్



కు ఫిర్యాదు చేస్తానన్నారు. జవహర్ నగర్ కాలనీలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని సూచించడంతో అక్రమ దారులు తహసిల్దార్ పై దాడికి యత్నించారు. అక్రమార్కుల పెనుగులాటలో తహసిల్దార్ వెంకటేష్ కింద పడిపోయారు. వెంటనే చేరుకున్న తహసిల్దార్ వారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల్లో 630లో జరుగుతున్న అక్రమాలను పూర్తిగా తొలగిస్తామని తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేసిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్



**అమరచింత జనం సాక్షి నవంబర్ 7**
మున్సిపాలిటీ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అర్హులైన వారిని గుర్తించి ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు మంజూరు చేస్తుందన్నారు.

1 వార్డులో జనార్దన్ ఇంటి స్థలంలో భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎస్.ఎం. అరుణ్ కుమార్, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ శ్యాం కుమార్ . పోసిరి విష్ణు యాదవ్ మండల ఎస్టీ సెల్ హనుమంతు నాయక్ . కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువజన ఉత్సవాలు విజయవంతం చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 7(జనం సాక్షి)**
యువజన ఉత్సవాల్లో విద్యార్థులు,యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు.శుక్రవారం ఐడీఓసీలోని అదనపు కలెక్టర్ కార్యాలయంలో యువజన సర్వీసుల శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అనుమతితో ఈనెల 18న గద్వాల బాలభవన్‌లో నిర్వహించు జిల్లా స్థాయి యువజన ఉత్సవాలకు సంబంధించిన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ యువతలో వివిధ కళల్లో దాగి ఉన్న ప్రతిభ పాటవాలను ప్రదర్శించేందుకు ఈ ఉత్సవాలు దోహదపడతాయన్నారు. జానపద నృత్యం చేసేందుకు,జానపద గీతాలు ఆలపించే ందుకు పదిమంది సభ్యులతో కూడిన మహిళలు, పురుషులు వేరువేరుగా కానీ, కలిసి గానీ ఒక బృందంగా పోటీ పడవచ్చు అన్నారు.కథా రచన, చిత్రలేఖనం, కవిత్వ రచన,ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ, ఉపన్యాస పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందని వివరించారు. యువజన ఉత్సవాల్లో జిల్లాకు చెందిన 15 నుంచి 29 సంవత్సరాల లోపు యువత పాల్గొనేందుకు అవకాశం ఉందన్నారు. జిల్లా స్థాయిలో ఆయా విభాగాల్లో ప్రథమ స్థానం సాధించిన యువతీ,



యువకులు నవంబర్ నెలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. రాష్ట్రస్థాయి లోనూ ప్రథమ స్థానం సాధించిన వారిని 2026 జనవరి 10 నుంచి 12 వరకు న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు.జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొను కళాకారులు ఈనెల 17వ తేదీ మధ్యాహ్నం రెండు గంటల వరకు dysojogulamba gadwal@gmail.com లో మెయిల్ ద్వారా లేదా 9963625218 నంబర్ కు వాట్సాప్ లో తమ వివరాలు పంపించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చున్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతి, యువకులు నవంబర్ 18న పోటీలకు హాజరయ్యేటప్పుడు తమ ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం ఎస్ఎస్సి మెమో జిరాక్స్, రెండు కలర్ ఫోటోలను వెంట తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో డివైఎస్ఓ కృష్ణయ్య, ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు, అధ్యాపకులు పవన్ కుమార్, మునిస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారత రాష్ట్ర పురస్కారాలు దరఖాస్తులు చేసుకోండి

-జిల్లా సంక్షేమ అధికారి సునంద

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 7 (జనం సాక్షి)**
దివ్యాంగుల సాధికారత రాష్ట్ర పురస్కారాలు– 2025 దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి సునంద శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. డిసెంబర్ 3న జరగనున్న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా, దివ్యాంగుల సాధికారత రాష్ట్ర పురస్కారాలు – 2025 ప్రదానం చేయబడనున్నాయని తెలిపారు.ఈ పురస్కారాలకు సంబంధించి, దివ్యాంగుల సాధికా రత కోసం విశేష సేవలందిస్తున్న అర్హులైన వ్యక్తులు, సంస్థల నుండి వ్యక్తిగత, సంస్థాగత కేటగిరీల కింద దరఖాస్తులు ఆహ్వానించబడుతు న్నాయని తెలిపారు.దరఖాస్తు ఫారమ్, మార్గదర్శ కాలు www.wdsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో లభ్యమవుతాయని పేర్కొన్నారు. దరఖాస్తు దారులు పూర్తి చేసిన దరఖాస్తు ఫారమ్‌తో పాటు సంబంధిత ధృవపత్రాలను జతపరచి, 2025 నవంబర్ 20 సాయంత్రం 5.00 గంటలలోపు క్రింద పేర్కొన్న చిరునామాకు హార్డ్ కాపీ రూపంలో సమర్పించాలన్నారు. సంచాలకుల కార్యాలయం, దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ,గ్రౌండ్ ఫ్లోర్,దివ్యాంగుల సంక్షేమ భవన్, నల్గొండ 'రోడ్స్,మలక్‌పేట్, హైదరా బాద్ – 500036. ఫోన్ నంబర్: 040–24559048. అర్హులైన వ్యక్తులు, సంస్థలు దివ్యాంగుల సాధికారతలో తమ కృషిని గుర్తింపుచేసుకునే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## 8న విద్యుత్ అంతరాయం

**శివ్వంపేట నవంబర్ 7 జనంసాక్షి :** ఈ నెల 8 న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ 33/11 కె.వి శభాష్ పల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని శివంపేట సెక్షన్ ఏడిఈ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యుత్ మరమ్మత్తులో భాగంగా ఈ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, పరిశ్రమలకు, వ్యవసాయానికి అంతరాయం ఏర్పడుతుందని ఆయన అన్నారు. కాబట్టి ప్రజలు, రైతులు, వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

# స్వాతంత్ర్యోద్యమానికి ప్రేరణ వందేమాతరం

- గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 7 (జనం సాక్షి) :** వందే మాతరం గీతం భారత స్వాతంత్ర్యానికి ప్రేరణగా, ఐక్యత, దేశభక్తి భావానికి శాశ్వత ప్రతీకగా నిలిచిందని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో మహాకవి శ్రీ.బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన "వందే మాతరం" జాతీయ గీతానికి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "వందేమాతరం గీతం కేవలం ఒక పాట మాత్రమే కాదు,అది భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ఆత్మగా నిలిచిన చారిత్రాత్మక ప్రేరణా గీతం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, ఎ.ఓ భూపాల్ రెడ్డి,జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**జాతీయతకు ప్రతీక వందేమాతరం : జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు**



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 7 (జనం సాక్షి) :** వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. ఈ గీతం కోట్లాది భారతీయుల హృదయాల్లో జాతీయ భావనకు శాశ్వత ప్రేరణగా నిలిచిందని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అన్నారు. ప్రతి పాఠశాలలో ప్రతి ప్రభుత్వ వేడుకలో, ప్రతి భారతీయుని హృదయంలో "వందేమాతరం" నినాదం గర్వంగా మార్మోగుతూనే ఉందని పేర్కొన్నారు. అదనపు ఎస్పీ కె. శంకర్ మాట్లాడుతూ "వందేమాతరం" మన స్వాతంత్ర్య సమరానికి ఆత్మస్ఫూర్తిని అందించిన శక్తివం తమైన గేయమని అన్నారు. అదనపు ఎస్పీ కె. శంకర్, డీఎస్పీ వై. మొగిలయ్య, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్ అరీఫ్, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, విజయభాస్కర్,చంద్రకాంత్,డి సి ఆర్ బి ఎస్ఐ బి. స్వాతి, భరోసా సెంటర్ ఎస్ఐ తారక , సిబ్బంది, షి టీం ఎస్ఐ తేజస్విని పాల్గొన్నారు.

**బీచుపల్లి గురుకుల పాఠశాలలో**



**మానవపాడు, నవంబర్ 07 (జనం సాక్షి) :** ఎర్రవల్లి మండల కేంద్రం బీచుపల్లి తెలంగాణ గురుకుల పాఠశాల, కళాశాలలో వందేమాతరంను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిపి ఉదయం పాఠశాల ఆవరణంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ శ్రీనివాసు మాట్లాడారు.

**దేశభక్తి భావనతో నిండిన వందేమాతరం గేయం : జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 07 (జనం సాక్షి) :** వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి ఉందని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జాతీయ గీతాన్ని మహాకవి శ్రీ బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠ శాలలో సామూహిక గీతాలాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ముఖ్యఅతిధిగా పాల్గొని



, విద్యార్థులతో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... వందేమాతరం గేయంలోని ప్రతి పదం దేశభక్తి భావనతో నిండి, భారతదేశం ఒకటే అని గర్వంగా చెబుతుందని అన్నారు. ఈ గీతం మన దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని, ప్రతి విద్యార్థి ఈ భావనను మనసులో నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతిరోజూ పాఠశాలలో వందేమాతరం గేయాన్ని ఆలపించడం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, ఐక్యత భావాలు మరింత బలపడతా యని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యార్థులు ఈ గీతం ద్వారా దేశసేవా స్ఫూర్తిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. వందేమాతరం గేయం ప్రతి పౌరుడిలో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తుందని, దేశ చరిత్రలో ఈ గేయం విశేష ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. కార్యక్రమంలో డీఈఓ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**కొండాపూర్ తహసిల్దార్ కార్యాలయంలో**



**కొండాపూర్ నవంబర్ 7 (జనం సాక్షి)**

వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ బి.అశోక్,వారి సిబ్బందితో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలాపించారు. ఈ సందర్భంగా వందేమాతరం ఉద్దేశం గీతం దేశానికి ఉపయోగపడ్డ తీరును. స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిందని ఈ సందర్భంలో పేర్కొన్నారు.

**ఊర్కొండ పోలీస్ స్టేషన్లో**



**ఊర్కొండ నవంబర్ 07, (జనం సాక్షి)** మండల కేంద్రంలోని ఎస్సై కృష్ణదేవ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం యొక్క ఆదేశాల మేరకు ఊర్కొండ పోలీస్ స్టేషన్‌ఆవరణలో పోలీస్ సిబ్బంది చే వందేమాతరం గీతాన్ని పాటించారు.

**రాజాపూర్, నవంబర్ 7(జనంసాక్షి) :** రాజాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ఉపాధ్యాయులు 150 సంఖ్యను 222 మంది విద్యార్థులతో రూపొందించి, వందేమాతర గీతాన్ని ఆలపించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు సయ్యద్ ఇబ్రహీం, ఎల్లయ్య ఏపి మోజస్, శ్యాంసుందర్, వ్యాయామ ఉపాధ్యా యురాలు వెంకటమ్మ అరుంధతి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.





**సామూహిక వందేమాతరం గేయాలాపాన**

**కృష్ణ, నవంబర్ 7 (జనం సాక్షి):** మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ముదుమాలలో గ్రామ ప్రజలు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది,గ్రామ పంచాయతీ అధికారులు,సిబ్బంది అందరూ పాల్గొన్ని, వందేమాతరం గేయం ఆలాపన మనదేశంలో 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సామూహిక వందేమాతరం గేయాలాపాన చేశారు..ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గేయం ప్రాముఖ్యత, దేశ నాయకుల త్యాగాలను స్మరించుకున్నారు.

**వందేమాతరంతో భారతీయుల్లో స్ఫూర్తి**




**వెల్దండ నవంబర్ 07 (జనంసాక్షి ) :** వెల్దండ మండల తహసిల్దార్ కార్యాలయంలో 150వ వందేమాతరం సా మూహిక గీతాలాప కార్యక్రమాన్ని తహసిల్దార్ కార్తీక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశభక్తి భావాన్ని మరింతగా పెంపొందించేందుకు భారతదేశ చరిత్రలో వందేమాతరం గీతానికి గల ప్రాధాన్యతను చాటి చెప్పేందుకు వీలుగా చేపడుతున్న వందేమాతర సామూహిక గీతాలాపన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తహసిల్దార్ కార్తీక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కార్తీక్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ మరియు కార్యాలయ సిబ్బంది, కొయ్యల పుల్లయ్య , నారాయణ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**వందే మాతరం,సామూహిక గీతాలాపన**



**అల్లాదుర్గం నవంబర్ 7 (జనం సాక్షి)**

వందే మాతరం గీతానికి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం అల్లాదుర్గం మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు సామూహిక ,వందే మాతరం,గీతాలాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వేద ప్రకాష్ రెడ్డి,పర్య వేక్షకులు చంద్రశేఖర్ జూనియర్ సహాయకులు ,సజ్జాద్ అలీ,ఉపాధి హామీ , ఏ పిఓ సుధాకర్, ఎంపీపీ కార్యాలయ సిబ్బంది ఉపాధి హామీ కార్యాల య సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు , మండలంలోని మూస్లాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన సామూహిక వందే మాతరం గీతాలాపన కార్యక్రమంలో ఎస్సై శంకర్ ,పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.



## యువకుని బలవన్మరణం



**కృష్ణ నవంబర్ 7 (జనం సాక్షి):** మండలం గుడేబల్లూర్ గ్రామంలో శుక్రవారం తెల్లవారు జామున మ్యాకలి మహేష్ ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు.కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మ్యాకల పెద్ద బాలప్ప కుమారుడు మహేష్(24)వ,గురువారం రాత్రి భోజనం చేసి తన పత్తి పొలంలో గల రూంలో శుక్రవారం ఉదయం8.30 గంటల సమయంలో ఉరి వేసుకుని చనిపోయాడని తల్లి తాయమ్మ, పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోస్ట్ మార్టం నిమిత్తం మక్తల్ ఆసుపత్రికి తరలించారు. తల్లి ఫిర్యాదు మేరకు కృష్ణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి : రేవల్లి ఎంపీడీవో




**రేవల్లి, నవంబర్ 07 (జనంసాక్షి)**
బాల, బాలికల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రేవల్లి మండల ఎంపీడీవో కీర్తన అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన బాలల పరిరక్షణ కమిటీ సమా వేశంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవల్లి మండల ఎంపీడీవో కీర్తన మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో మైనర్ బాల, బాలికల కు బాల్య వివాహాలు చేయకూడదని, బాల్య వివాహాలు ప్రోత్సహించిన వారు నిషేధ చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీలు సమన్వయంతో పని చేసుకుని బాలలకు సంబంధించినటువంటి సమస్యల మీద విస్తృతమైన అవగాహన కల్పించాలని కోరారు. బాల్యవివాహాలు బాల కార్మికులు, బడి మానేసిన పిల్లలను గుర్తించడం వల్ల పిల్లలు సమస్యల బారిన పడకుండా, బాల్యవివాహాలు జరగకుండా కాపాడవచ్చు అన్నారు. బాలల పరిరక్షణ విభాగ అధికారి సురేందర్, రేవల్లి మండల ఎంపీడీవో కీర్తన, ఐసీడీఎస్ సూపర్ వైజర్ సుజాత, మండల విద్యాధికారి బాల్ రెడ్డి, ఆర్ఐ శంకర్, రాజు, అంగన్ వాడీ టీచర్లు, ఆశాలు, ఏఎన్ఎంలు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- చేర్యాల ఎస్ఐ వేముల నవీన్

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 07 :** గుర్తుతెలియని అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోవద్దని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చేర్యాల ఎస్ఐ వేముల నవీన్ విద్యార్థులకు సూచించారు. మండల పరిధిలోని ముస్త్యాల శివారులో గల ప్రగతి విద్యానికేతన్ లో శుక్రవారం విద్యార్థిని విద్యార్థులకు , మైనర్ డ్రైవింగ్, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బృందం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చైన్ స్నాచింగ్ గురించి అవగాహన కల్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని తెలిపారు. పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, ఎవరైనా వేధింపులకు గురి చేసినా అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న , కానిస్టేబుళ్లు కృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ హైమావతి



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి)**
శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ చేపడుతున్న కార్యకలాపాలపై పంచాయతీ రాజ్ ఇంజనీర్ శాఖ ఈఈ, డిఈ, ఏఈ అందరితో జిల్లా కలెక్టర్ కె హైమావతి సమీక్ష నిర్వహించారు.
ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పంచాయ తీ రాజ్ ఇంజనీర్ శాఖ వారి ఆధ్వర్యంలో చేపడు తున్న ఏంజీఎన్ఆర్ఈజీఎస్ కింద మండలాల వారిగా అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, ఎస్డిఎఫ్, పిఎంజిఎస్ వై కింద చేపడుతున్న వైకుంఠధమాలు, సిసి రోడ్డులు, పిహెచ్సి, సబ్ సెంటర్, మహిళ సమాఖ్య భవనా లు, మినీ ఫంక్షన్ హాల్, డ్రైనేజీ ఇతర నిర్మాణాలు, 15 వ ఆర్థిక కమిషన్ గ్రాంట్ కింద పిహెచ్సి, సబ్ సెంటర్ నిర్మాణాల, మేజర్ మైనర్ రిపేర్లు పనులు యుద్ధ ప్రాతిపదకన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశిం చారు. మాస్టర్ జెనరేట్ చేసి ఫిబ్రవరి లోపు అన్ని నిర్మాణం లో గల భవన నిర్మాణాలు పూర్తి చెయ్యాలి. ఆయా భవనాలకు స్థలం కొరత గల మండలాల్లో స్థల అన్వేషణ కొరకు ఆయా మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. ఆయా స్థాయిలో పనులు పూర్తి కాగానే ఎఫ్ టిఓ జెనరేట్ చెయ్యాల ని తెలిపారు. కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఎక్కువ కాలం ఉండే విధంగా నిర్మించేలా పర్యవేక్షణ, చేసి సూచనలు చెయ్యాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈ శ్రీనివాస్, డిఈ చిరంజీవులు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డిడబ్ల్యుఓ శారద తదితరులు పాల్గొన్నారు.

## నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవానికి పనులు పూర్తి చేయాలి



- గద్వాల్ జిల్లా కలెక్టర్ సంతోష్



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 7 (జనం సాక్షి)**
గద్వాలలో 30 కోట్ల రూపాయల నిధుల అంచనా తో నిర్మించిన నర్సింగ్ కళాశాల భవన ప్రారంభో త్సవానికి మిగిలి ఉన్న పనులను నిర్ణీత గడువులో గా పూర్తి చేయాలని కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. శుక్రవారం పట్టణ శివారులోని పరమా ల గ్రామం వద్ద నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాల, క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందు లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. భవనం ప్రారంభించుకున్నాక ఎలాంటి సమస్యలు లేకుండా అవసరమైన ఇతర పనులు ఏమైనా ఉంటే ఇప్పుడే ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అంతర్గత రహదారులు, నీటి వసతి, ఫర్నిచర్,ఇతర సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. అనంతరం క్రిటికల్ కేర్ యూనిట్ భవన నిర్మాణ పనులను వివిధ బ్లాక్ లలో తిరుగుతూ క్షుణ్ణంగా పరిశీలించారు. నిర్మాణ పనుల మ్యాపును పరిశీ లించి తగు సూచనలు చేశారు. అలాగే నూత నంగా నిర్మించి ప్రారంభించిన జిల్లా ఆసుపత్రి భవనంలో నిర్వహిస్తున్న మెడికల్ కళాశాలలో వివిధ విభాగాలను పరిశీలించి విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. కళాశాల భవనంపై అంతస్తులో మెడికల్ కళాశాల బాలికల కు వసతి ఇబ్బందులు లేకుండా అవసరమైన పనులన్నీ పూర్తి చేయాలన్నారు. నర్సింగ్ కళాశాల భవనం ప్రారంభించుకున్నాక కలెక్టరేట్ వెనక వైపు పాత ఎస్పీ భవనంలో ప్రస్తుతం నిర్వహిస్తున్న నర్సింగ్ కళాశాల భవనంలో మెడికల్ కళాశాల బాలురకు వసతి సౌకర్యం కల్పించేందుకు పరిశీలించాలని ఆదేశించారు. గద్వాలలో రూ. 130 కోట్ల నిధుల అంచనాతో నిర్మించనున్న మెడికల్ కళాశాలకు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన లో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి, తెలంగాణ గవర్నమెం ట్ మెడికల్ సర్వీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణుగోపాల్, ఏఈ ఎండి రహీం, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకు లు డాక్టర్ ఇందిర,మెడికల్ కళాశాల ఇన్చార్జి ప్రి న్సిపల్ నాగేశ్వర రావు,నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ హనుమంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన టి.వై.జె.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు



**హైదరాబాద్, నవంబర్ 7 (జనంసాక్షి) :**
హైదరాబాద్‌లోని సుచిత్ర ఎల్.వి కన్వెన్షన్‌లో మెదక్ జిల్లా కుర్తివాడ గ్రామానికి చెందిన రిపోర్టర్ మన్నే రవీందర్, లావణ్యల కూతురు వివాహం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.తనుగుల జితేందర్ రావు హాజరై నూతన వధూవరులను శ్రీ వర్ష,శ్రీనివాస్ రావును ఆశీర్వదించారు. మెదక్ జిల్లా,పాపన్నపేట మండల రిపోర్టర్లు కిరణ్, మధుసూదన్, స్వామి,కృష్ణ,భాస్కర్, లక్ష్మణ్,దయానంద్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర గుంతల పూడ్చివేత

- రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల చొరవ

**న్యాల్ కల్, నవంబర్ 07, (జనం సాక్షి) :** ఈ ఏడాది కురిసిన భారీ వర్షాలతో రోడ్డు ఛిద్రమై అత్యంత పెను ప్రమాదకరంగా మారిన రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. స్థానిక ఎస్సై సుజిత్, మాజీ జెడ్పిటిసి శారద - భాస్కర్ రెడ్డిల చొరవతో రోడ్డుపై ఏర్పడ్డ గుంతల్లో కంకర వేసి మరమ్మతులు చేపట్టారు. శుక్రవారం న్యాల్ కల్ మండలంలోని జహీరాబాద్ - బీదర్, గంగువార్ - హద్నూర్ గ్రామాల శివారులోని అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డుపై ఏర్పడ్డ ప్రమాదకర గుంతలను గుర్తించి కంకరతో పూడ్చి రోడ్డు ప్రమాదాలు జరక్కుండా చర్యలు చేపట్టారు. నెలల తరబడి రోడ్డుపై ఏర్పడ్డ ప్రమాదకర గుంతలను మరమ్మత్తులు చేపట్టకపోవడంతో ప్రధానంగా ద్విచక్ర వాహనదారులు తరచుగా ప్రమాదాల బారినపడి ఆసుపత్రుల పాలయ్యారు. ఎట్టకేలకు ప్రమాదకర గుంతలను పూడ్చడం పట్ల పలువురు వాహన చోదకులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు.



# కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర ఇబ్బందులు

**– బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్**



**సంగారెడ్డి, నవంబర్ 07 (జనం సాక్షి)**
రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ అన్నారు.
శుక్రవారం సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని ఖమ్మం పల్లి, పోల్కంపల్లి శివారులో గల పిఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సాయి కుమార్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పత్తి రైతులను ఆగం చేస్తుందన్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో అల్లాడుతున్న పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ ప్రవేశపెట్టి రైతులకు నరకం చూపిస్తున్నారని మండిపడ్డారు. కపాస్ కిసాన్ యాప్‌ను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సీసీఐ పత్తి కొనుగోలు పై అవలంబిస్తున్న విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. సీసీఐ కొనుగోలు పాత పద్ధతిలోనే కొనసాగించాలని కొత్త పద్ధతిని వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు స్లాబ్ విధానం తెలియకపోవడంతో అదేవిదంగా రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్ లేకపోవడం ప్రతి సర్వే నెంబర్ కు ఒకసారి స్లాబ్ బుక్ చేయడం ద్వారా రైతులు ఇబ్బంది పడుతున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.ఎకరానికి 7 క్వింటాళ్ల నిబంధన తొలగించాలన్నారు. ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసి తేమశాతాన్ని 12 నుండి 18 శాతానికి పెంచాలని సూచించారు.నెడు మునిపల్లి మండలంలోని కంకోల్ టోల్ ప్లాజా వద్ద రైతులు చేస్తున్న ఆందోళనకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతునిస్తుందని ఆయన తెలిపారు. రైతులు చేపట్టిన ఆందోళన కార్యక్రమానికి మండలంలోని బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మంతూర్ శశి కుమార్, మాజీ ఎంపీపీ చంద్రయ్య, అంతారం మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు పెద్దలోడివెంకటేశం, గడ్డం భాస్కర్, శేఖర్, నాగేష్,బాగున్న, విటల్, ఆనంద్ ,తుడుం సుభాష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ సెలవు రోజున ప్రైవేట్ పాఠశాలలు తరగతులు నడుపుతే ఆందోళనలు చేపడతాం


**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంగన మోని బంగారు బాబు**



**నాగర్ కర్నూల్, నవంబర్ 7 (జనంసాక్షి)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాగర్ కర్నూల్ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సెలవు రోజున ప్రైవేట్ పాఠశాలలు తరగతులు నడుపుతే వాటిపై చర్యలు తీసుకోవాలి అనీ ఎంఇఒ భాస్కర్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్య లు బంగారు బాబు మాట్లాడుతూ, జిల్లా కేంద్రంలో పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ సెలవు కు విరుద్ధంగా సెలవు రోజున అక్రమంగా తరగతులు నడిపిస్తున్నారు. ఆదివారాలు, రెండవ శనివారాలు వివిధ సెలవు రోజుల్లో పాఠశాలలు నడిపిస్తున్నారు. విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఒత్తిడికి గురవుతున్నారు. ఇప్పటికే ఏబీవీపీ ఆధ్వర్యంలో మూడుసార్లు స్కూళ్లను బంజేయడం జరిగింది. ప్రభుత్వ సెలవు రోజున ప్రైవేట్ పాఠశాలలు నడపొద్దని %వీజూ% గారు వీటిపై చర్యలు తీసుకోవాలని ఇలాంటివి మరొకసారి తలెత్తుతే ఏబీవీపీ దేనికి వెనకాడ బోదని విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉండాలని మరొకసారి ఇలాగే తరగతులు కొనసాగిస్తే ఏబీవీపీ పెద్దత్తిన ఉద్యమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేలో భరత్ కన్వీనర్ రమేష్, నగర కార్యదర్శి ప్రసాద్ కుమార్, నగర సంయుక్త కార్యదర్శి శివ, మల్లేష్, కిషోర్, జీవన్ ఏబీవీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికునిపై కర్రతో దాడి

**- పరిస్థితి విషమం సిద్దిపేట ఆసుపత్రికి తరలింపు**



**చేర్యాల(జనంసాక్షి) నవంబర్ 07 :** చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన ముచ్చాల శ్రీనివాస్ అనే భవన నిర్మాణ కార్మికుడు రోజువారి పనిలో భాగంగా శు క్రవారం తోటి భవన నిర్మాణ కార్మికులతో కలిసి ద్విచక్ర వాహనంపై కాశగుడిసెలు గ్రామం మీదుగా మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామ పరిధిలోని కుక్కల గూడెం వెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో కుక్కలగూడెం చెందిన పైస శ్రీనివాస్ అనే రైతు దారికి అడ్డంగా వడ్లు ఆరబెట్టాడు. పక్కనుండి వెళ్తున్న భవన నిర్మాణ కార్మికులను ఈ దారిగుండా వెళ్ళొద్దని కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ కులం పేరుతో దూషించి సెంట్రింగ్ మేస్త్రి శ్రీనివాస్ పై విచక్షణారహితంగా కర్రతో దాడి చేసి తీవ్రంగా గాయపరచాడు. వెంటనే తోటి కార్మికులు హుటా హుటిన చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు 108 అంబులెన్స్ ద్వారా సిద్దిపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పారిశుధ్య నిర్వహణ ఇలాగేనా..!




సస్పెన్షన్ చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ను ఆదేశించారు. పాఠశాలలో సానిటేషన్ సిబ్బందిని తొలగిం చి నూతన శానిటేషన్ సిబ్బందిని నియమించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ఆవరణలో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం తరగతి గదులను సందర్శిం చారు. ఎఫ్ఆర్ఎస్ సిస్టం పూర్తిస్థాయిలో అమలు అయ్యేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారులు ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణులు అయ్యేలా ఇప్పటి నుండే ఉపాధ్యాయులు, ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాల మెరుగుకు ఉపాధ్యాయులు సిబ్బంది కృషి చేయాలని ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవ హరించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అలాగే వచ్చే వార్షిక పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు జిల్లావ్యాప్తంగా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# ఆర్టీసీ బస్సులో మహిళలు కండక్టర్లకు సహకరించాలి

**మల్దకల్ నవంబర్ 7 (జనంసాక్షి) :** ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలు కండక్టర్లకు సహకరించాలని ఆర్టీసీ టికెట్ కలెక్టర్లు కోరుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో రద్దీసమయంలోని టికెట్ తీసుకొని వారు సరిచూసుకోవాలని, కొంతమంది మహిళలు టికెట్లు తీసుకొని ఎక్కడ దిగాలో తెలియకుండా మహిళలు కండక్టర్లకు ఇబ్బంది పెడుతున్నారని వారు చెప్పారు. శుక్రవారం ఒక మహిళ ఐజలో బస్సు ఎక్కి గద్వాల టికెట్ తీసుకోవాల్సి ఉండగా ఆ మహిళ తాటికుంట స్టేజి వరకు టికెట్ ఉండగా ఆమె గమనించకుండా బస్సులోని కూర్చుంది. ఆమె టికెట్ ను చూసుకోవాల్సిన బాధ్యత మహిళలపై ఉన్నదని, గద్వాల్ లోని చెకింగ్ ఆఫీసర్లు బస్సును తనిఖీ చేయగా బయటపడింది. దీనివలన కండక్టర్లకు ఇబ్బందిగా మారిందని పలువురు అంటున్నారు. ఆమె మహిళకు టికెట్టు తనిఖీ అధికారులు 130 రూపాయలు ఫైన్ వేశారు. ప్రతి మహిళ చదువుకున్న వారు టికెట్ ను చూసుకోవాలని వారు కోరారు.

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన విద్యార్థినికి సన్మానం

**- మన ఊరు మనబడి ఆధ్వర్యంలో సన్మానం**
**- పాల్గొన్న చైతన్య యువజన సంఘం అధ్యక్షులు, సభ్యులు**



**రేవల్లి, నవంబర్ 07 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని తల్పునూర్ జిల్లా పరిషత్ పాఠశాల నుంచి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకి ఎన్నికైన పావని తండ్రి కాళ్ళ నారాయణ ని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల యందు మన ఊరు మనబడి, చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో వైస్ చైర్మన్ ఉత్తమ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల తరఫున కబడ్డీ పోటీల్లో జిల్లాస్థాయిలో ఎంపికైన పావని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, కబడ్డీతోపాటు చదువులో మంచి విజయం సాధించాలని అన్నారు. పావని కి అవసరమైన ఆర్థిక, సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని పావనికి బిళ్ళ కంటి అరవిందు 5000/-, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఉత్తమ్ రెడ్డి 4000/- , గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి 2000/- ఆర్థిక సహాయం అందజేశారు. సింగిల్ విండో వైస్ చైర్మన్ పావని కి రెండు జతల షూలు, రెండు జతల స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మన ఊరి మనబడి సంస్థ సభ్యులు బుచ్చయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఉత్తమ్ రెడ్డి, చైతన్య యువజన సంఘం అధ్యక్షులు టి. భాస్కర్, పావని తండ్రి కాళ్ళ నారాయణ, గురగాల నరసింహ, పిట్టల బాలపీరు, మైను, రవి, నవీన్ కుమార్, సైదులు, సాయిరాం, బోడ రాములు, అల్తాఫ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలివేలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో స్వప్న భాస్కర్

**రేవల్లి, నవంబర్ 07 (జనంసాక్షి)**
గోపాలపేట మండల కేంద్రంలోనీ ఈదమ్మ గడ్డ కాలనిలో పసుపుల వెంకన్న కుమార్తె లావణ్య వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆశీర్వదించడం జరిగింది. అదేవిధంగా మండల కేంద్రంలోనీ చంద్రయుని గడ్డ కాలనీలో బోయిని శ్రీను కుమారుడు శివ వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆశీర్వదించారు.







## ఇసుక టిప్పర్ సీజ్

**రాజాపూర్, నవంబర్ 7 (జనంసాక్షి) :**
మండల పరిధిలోని చెన్నవెళ్ళి గ్రామానికి చెందిన చిలవేరు రమేష్ తన టిప్పర్ TS 07UN1463తో దుందుభి వాగు నుండి అక్రమంగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తుండగా బ్లూ కోర్టు సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి, యాజమాని పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివానందం తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కే. దివ్యభారతి**




**రేవల్లి, నవంబర్ 07 (జనంసాక్షి)**
వనపర్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఎస్ సోషల్ మొబిలైజర్ కే. దివ్య భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ బాల్యవాహాలు జరగకుండా, బాల కార్మికులు లేకుండా, పిల్లలపై ఎలాంటి వేధింపులు జరగకుండా బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాలు బాలికకు, 21 సంవత్సరాలు లోపు మగ వ్యక్తికి వివాహం జరిపిన యెడల రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని పేర్కొన్నారు. బాలలపై ఎలాంటి ఉల్లంఘనలు జరిగిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్ 1098 మరియు పోలీస్ హెల్ప్ లైన్ 100, డిసిపిఓ కి సమాచారం అందించాలి అని పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే. రాజీ మేడం, అధ్యాపకులు కే.కవిత, రాములు నాయక్, బి.రమేష్, నరసింహులు, కరుణాకర్ గౌడ్, కేజే సుభాషిని, ఎస్ ప్రశాంతి, టి యాదగిరి, కే. కవిత, వి. సునీత, వి. సరోజ, కే. పుష్పలత, ప్రియాంక, ఎల్. చిట్టి పాల్గొన్నారు.

## వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు - ప్రయాణికుల అవస్థలు

**- దెబ్బతిన్న రోడ్లను సమస్యను వెంటనే పరిష్కరించండి**

**- బీసీ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ**

**ఉర్కొండ నవంబర్ 07, (జనం సాక్షి) :** భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను ప్రయాణికుల ఇబ్బందుల దృశ్య వెంటనే మరమ్మత్తులు చేయాలని రాష్ట్ర బీసీ కార్మిక సంఘం అధ్యక్షులు చెరుకు మణికంఠ తెలియజేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు కురవడం ద్వారా ఊరుకొండ మండలంలోని బొమ్మరాజు పల్లి నుండి – గట్టు ఇప్పలపల్లి గ్రామాల మధ్య గల రోడ్డు కయ్యలు కోతలకు గురై గుంతలు ఏర్పడి నీళ్లు నిలిచి ఉన్నాయి. కాబట్టి ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన ప్రజలు వెళ్లడానికి వీలు లేకుండా బైకులు ఆటోలు కార్లు ప్రమాదాలకు గురవుతున్నాయి. వ్యవసాయదారులు రైతులు తమ పొలాలకు వెళ్లడానికి కూడా వీలు లేకుండా ఉన్న పరిస్థితి ఏర్పడ్డది. రవాణా వ్యవస్థ దెబ్బతింది. బస్సు పూర్తిగా నిలిచిపోయింది. కాబట్టి తక్షణమే జడ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి , మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ ,నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించాలని తెలియజేశారు. కలెక్టర్ తో ఫోన్లో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని కోరారు. బొమ్మ రాజు పల్లి గ్రామంతో పాటు ఊరుకొండ మండలంలో గల రోడ్ల సమస్యను తొందరగా పరిష్కరించగలరని గ్రామ ప్రజలు, వాహనదారులు ఈ సందర్భంగా తమ ఆవేదనను తెలియజేశారు.



# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్**

**సిద్దిపేట బ్యూరో(జనంసాక్షి)**
సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో తేది 09-11-2025 ఉదయం 6:00 నుండి 24-11-2025 ఉదయం 6 గంటల వరకు సీటీ పోలీస్ యాక్ట్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ విజయకుమార్ తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి,



బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మరియు శాంతి భద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 2 కోట్ల హెచ్ఎంటిప నిధులు విడుదల

**- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**సంగారెడ్డి టౌన్ నవంబర్ 07 (జనం సాక్షి)**
సంగారెడ్డి పట్టణంలోని రాజంపేట నుండి ఈద్గా వరకు సిసి రోడ్ నిర్మాణ పనుల కోసం హెచ్ఎండిఏ రెండు కోట్ల నిధులు నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో మంజూరు చేయించారని, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి అభివృద్ధి కోసం నిర్మల జగ్గారెడ్డి కృషి వల్ల సిసి రోడ్డు నిర్మాణం కోసం హెచ్ఎండిఏ రెండు కోట్ల నిధులను మంజూరు విడుదల చేయించారని అన్నారు. రాజంపేట ఫిల్టర్ బెడ్‌లో కంపౌండ్ వాల్, సిసి, వాచ్ మెన్ రూం, లైటింగ్ చేపట్టేందుకు రూపాయలు 2 కోట్ల నిధులు విడుదల త్వరలో పనులు ప్రారంభం రాజంపేట రోడ్ నుండి ఫిల్టర్ బెడ్ మీదుగా ఈద్గా రోడ్ పూర్తిగా చెడిపోయింద నీ, వర్షాలు వస్తె బురదమయంగా మారి నడవటానికి వీలు లేకుండా మారిందని స్థానికులు జగ్గారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఫిల్టర్ బెడ్‌లో వాచ్మెన్ రూం లేదని, సిసి లేక ఇబ్బందులు పడుతున్నామని త్వరలో పనులు పూర్తయి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తో పాజిఅనంత కిషన్, బొంగుల రవి, కూన సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.



## ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

**- రూ.76,320 ఆదాయం**

**వనపర్తి ఎక్సై-్సజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు**

**వనపర్తి బ్యూరో నవంబర్ 7 జనంసాక్షి**
**వనపర్తి ఎక్సైజ్ కార్యాలయంలో వివిధ నేరాల కింద** సీజ్ చేసిన 6 వాహనాలకు వేలం వేయగా 3 వాహనాలు మాత్రమే అమ్ముడుపోయాయని, వీటి వేలం ద్వారా రూ.76,320 ఆదాయం,4 సెల్ ఫోన్ల వేలంలో రూ.4వేలు సమకూరిందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేలం పాట నిర్వహించారు. వాహనాల వేలంలో ఎం.వి.ఐ నిర్ణయించిన ధర కంటే కొంత ఎక్కువ ఆదాయం వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

# జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చాలి

**తూప్రాన్ నవంబర్ 7 (జనం సాక్షి):**
జిల్లాను బాల్య వివాహరహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూపర్వైజర్ శివ కుమారి తెలిపారు. తూప్రాన్ మున్సిపల్ ఆఫీస్ నందు తూప్రాన్ మండల స్థాయిలో బాలల పరిరక్షణ, బాల్య వివాహాలపై అవగాహన మండల స్థాయిలో గ్రామస్థాయిలో ఉన్న అధికారులకూ అందరికీ శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమాన్ని ఎంపీడీవో షాలికా జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ఎంపీడీవో షాలిక మేడం పిల్లల హక్కుల గురించి తెలియజేసి వారికి మంచి భవిష్యత్తు ఇవ్వాలి అంటే వారికి సరైన పోషకాహారం, విద్య అందించాలి అని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ శివకుమారి మాట్లాడుతూ మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడంలో ప్రతి ఒక్కరు విచ్చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ముఖ్యంగా 11 నుంచి 18 సంవత్సరాల పిల్లలందరి వివరాలు ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడీ టీచర్, ఆశా కార్యకర్తకు, పంచాయతీ సెక్రటరీలకు సమాభవన సంఘాల లీడర్లకు తెలిసి ఉండాల న్నారు. పట్టణ ప్రాంతంలో అయితే అంగన్వాడీ టీచర్ తో పాటు ఆశ కార్యకర్త, ఆర్పీలకు వార్డ్ ఆఫీసర్లకు కచ్చితంగా తెలిసి ఉండాలి అన్నారు. మండలం మరియు పట్టణ పరిధిలో అయితే మండల స్థాయి కమిటీలు కమిటీలు, గ్రామస్థాయిలో అయితే కమిటీలు బాలల పరిరక్షణ కొరకు పనిచేస్తాయి అని అన్నారు. డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే అట్టివారిపై శిక్ష తో పాటు జరిమానా విధించబడును అని అన్నారు. ఏపిఎం వెంకటేశ్వర్లు బాల్య వివాహాలు చేయడం వల్ల కలిగే నష్టాల




గురించి తెలియజేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్స్ సుజాత మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల తల్లి బిడ్డల మరణలు జరుగుతాయి. లేదా పుట్టిన పిల్లలు తక్కువ బరువు పిల్లలు, తీవ్రలోప పోషణ లో వున్న పిల్లలు పుడతారు కాబట్టి బాల్యవివాహాలు చేయకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమా నికి వచ్చిన అధికారులు అందరూ బాలలకు సంబంధించిన అన్ని చట్టాలపై, అన్ని విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీవో శాలిక మేడం , డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, మెడికల్ ఆఫీసర్లు జోత్స్న దేవి, సమతా ఏపిఎం వెంకటేశ్వర్లు, తూప్రాన్ మున్సిపల్ సీనియర్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ ఐసీపీస్ చైల్డ్ కోఆర్డినేటర్ గంగాధర్, అడ్వకేట్ బాల నరసింహులు , భరోసా కోఆర్డి నేటర్ సౌమ్య, షి టీం గంగామణి , ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివకుమారి, సుజాత, తూప్రాన్ మండల పరిధిలో ఉన్న మొత్తం పంచాయతీ సెక్రటరీలు, వార్డ్ ఆఫీసర్లు, అంగన్వాడి ఆశ కార్యకర్తలు, సమ భావన సంఘాల వివో ప్రతినిధులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.